ప్రజాశక్తి

ఆదివారం 27 ఆగష్టు 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మద్యం వల్లే హింస పెరిగింది..

- పసిబిడ్డలు, మహిళలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం
- సంపూర్ణ మద్య నిషేధాన్ని వెంటనే అమలు చేయాలి
- చిన్నారి మంజుల కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పించాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

ర్యాలీలో పాల్గొన్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-కనిగిరి

మద్యం సామాజిక రుగ్మతగా మారిపోయిందని, ఫలితంగా హింస దాడులు పెరిగిపోతున్నాయని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. మహిళలు, పసిబిడ్డలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉండటం సిగ్గుచేటని చెప్పారు. ఈ నెల 21న కనిగిరి మండలం, నేలటూరి గొల్లపల్లి వద్ద తండ్రి చేతిలో అతికిరాతకంగా హత్యకు గురైన చిన్నారి మంజులకు మద్దతుగా కనిగిరి పట్టణంలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడారు. 2024 కల్లా సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. మద్యానికి బానిస కావడం వల్ల కనిగిరి ప్రాంతంలో చిన్నారి మంజులను తండ్రి దారుణంగా హత్య చేసేందుకు ఒడిగట్టాడని, ఇందుకు దోషి రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. చిన్నారి మంజుల మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ ఇంతవరకు ఆ కుటుంబాన్ని పరామర్శించకపోవడం చూస్తుంటే ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఇట్టే తెలిసిపోతుందన్నారు. అత్యంత కిరాతకంగా కూతుర్ని హత్య చేసిన వెంకటేశ్వర్లును వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. మంజుల కుటుంబసభ్యులకు ఆర్థిక సహకారంతో పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డిఎస్పీ రామరాజుకు వినతిపత్రం అందజేశారు. తదుపరి వెలిగండ్ల మండలం, పద్మాపురంలో చిన్నారి మంజుల కుటుంబసభ్యులను ఆమె పరామర్శించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా అధ్యక్షులు ఎస్ డి షర్మిల, కనిగిరి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీ ప్రసన్న, ఎస్కే బషీరా, హెచ్ఎం విజయలక్ష్మి, జెవివి నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

చినుకు రాలక..చింత తీరక.!

- ఒక వైపు ఎండలు.. మరో వైపు విద్యుత్ కోతలు
- బోర్లపై ఆధారపడిన రైతాంగం
- వర్షం కోసం ఆకాశం వైపు ఎదురుచూపులు


ఎండుతున్న మిరప పైరు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వర్షాలు లేక రైతులు విలవిలలాడుతున్నారు. అడపాదడపా పడిన వర్షాలను నమ్ముకొని, అరకొరగా బోర్లలో వస్తున్న నీటిపై ఆశలు పెట్టుకొని పెద్దదోర్నాలలోని రైతులు పంటలను సాగు చేశారు. ముఖ్యంగా అదును దాటుతుండటంతో మిరప మొక్కలను కొనుగోలు చేసి నాటుకుంటున్నారు. వర్షాలు కురవకపోవడం, తరచూ విద్యుత్ కోతలతో నాటిన మొక్కలకు తడులు పెట్టకపోవడంతో వాడు ముఖం పట్టి ఎండిపోతున్నాయి. దీంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. మరో వారం రోజులు పాటు వర్షాలు కురవకపోతే నాటిన మిరపతోటలు ఎండిపోతాయని పెద్ద బొమ్మలాపురం రైతు కోటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎకరాకు రూ. 30 నుంచి రూ. 40 వేలు దాకా పెట్టుబడి పెట్టి మిరప మొక్కలు నాటుకున్నామని జమ్మిదోర్నాలకు చెందిన సుబ్బయ్య తెలిపారు. తరచూ విద్యుత్ కోతలతో ఒక్క మడికి కూడా తడపలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ సమయంలో భారీ వర్షాలు కురవాల్సి ఉంది. అయితే ఈ ఏడాది దాని ఊసే లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదుపు దాటుతున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో పొలాలను ▶ 2లో

ఓట్ల తొలగింపు దరఖాస్తులను
మళ్లీ విచారించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా

ప్రజాశక్తి-వేటపాలెం

ఓట్ల తొలగింపు కోసం వచ్చిన దరఖాస్తులను తిరిగి విచారణ చేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. చిన్నగంజాం మండలంలో ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియకు సంబంధించిన దస్త్రాలను తహశీల్దారు కార్యాలయంలో ఆయన శనివారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి బిఎల్‌ఒలు విధులు నిర్వహించాలని చెప్పారు. చిన్న గంజాం మండలంలోని 262, 269, 273, 274, 279, 282, 294 పోలింగ్ కేంద్రాలకు వచ్చిన దరఖాస్తులను ఆయన స్వయంగా విచారించారు. తొలగింపుల కోసం చట్టబద్ధంగా దరఖాస్తుదారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. సమావేశంలో చీరాల ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ జి రవీందర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాల్గొన్నారు.

అద్దంకి : ఓట్ల తొలగింపు ప్రక్రియ ఫారం-7పై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి విచారణ చేపట్టే సమయంలో దరఖాస్తును ఒకటికి రెండు సార్లు పరిశీలించి విచారణ న్యాయబద్ధంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా స్థానిక అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ ▶ 2లో

బతుకుదెరువుకు వచ్చి..

- రోడ్డుప్రమాదంలో ఇద్దరు మృతి
- మహిళకు తీవ్ర గాయాలు

నుజ్జునుజ్జయిన టాటా మ్యాజిక్ వాహనం

ప్రజాశక్తి-త్రిపురాంతకం, యర్రగొండపాలెం

ఆర్టీసీ బస్సు, బొలేరో వాహనం ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన త్రిపురాంతకం మండలంలోని ముడివేముల మెట్ట సమీపంలో జాతీయరహదారిపై శనివారం జరిగింది.

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు గ్రామానికి చెందిన పోకల గంగా శ్రీనివాసరావు (52), యర్రగొండపాలెనకు చెందిన కర్రోల చిన్న సుందరయ్య(28), పల్నాడు జిల్లా వినుకొండ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళతో కలిసి బొలేరో వాహనంలో డిజే బాక్స్‌లు పెట్టుకొని పల్నాడు జిల్లాలోని నూజెండ్ల మండలంలోని భూమాయపాలెంలో జరిగిన భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం తెల్లవారుజామున తిరిగి యర్రగొండపాలెం వైపు ప్రయాణమయ్యారు. సౌండ్ సిస్టం యజమాని పోకల గంగా శ్రీనివాసరావు కావడంతో తన సొంతం బొలేరో వాహనాన్ని తానే నడుపుకుంటూ కార్యక్రమాలకు వెళ్తుంటాడు. అదే క్రమంలో శనివారం పోకల గంగా

సుందరయ్య, శ్రీనివాసరావు (ఫైల్)

శ్రీనివాసరావు వాహనాన్ని నడుపుతూ వస్తున్నాడు. త్రిపురాంతకం మండలం ముడివేముల మెట్ట (కర్నూలు-విజయవాడ జాతీయ రహదారి) సమీపంలోకి వచ్చే సరికి అనంతపురం డిపోకు చెందిన.. విజయవాడ వెళుతున్న ఏపి 16 జడ్ 0630 నెంబర్ గల ఆర్టీసీ బస్సు, బొలోరో వాహనం ఢీకొన్నాయి. దీంతో పోకల గంగా శ్రీనివాసరావు, కర్రోల చిన్న సుందరయ్య మృతిచెందారు. మహిళకు తీవ్రంగా గాయాలు కావడంతో ఆమెను గుంటూరుకు తరలించారు.

గుండెలవిసేలా రోదించిన చిన్నారులు..

యర్రగొండపాలెనకు చెందిన కర్రోల చిన్న సుందరయ్యకు చిన్నతనంలోనే వివాహమైంది. ఈయనకు నలుగురు సంతానం. బతుకు దెరువు కోసం వెళ్లి వస్తూ ప్రమాదానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోధించారు. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. పోకల గంగా శ్రీనివాసరావుకు భార్య, పిల్లలు ఉన్నారు. ఇద్దరి మృతదేహాలను యర్రగొండపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. త్రిపురాంతకం సిఐ బి పాపారావు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

LALITHA SUPER SPECIALITIES HOSPITAL
నందు క్యాన్సర్ వ్యాధి కి మరియు అత్యాధునిక గుండె, రక్తనాళాలకు
27-08-2023 నుండి ప్రత్యేక వైద్య సేవలు ప్రారంభం

Lalitha Group of Hospitals 1990

అత్యాధునిక గుండె మరియు రక్తనాళాల ప్రత్యేక వైద్య సేవలు

- కాంప్లెక్స్ పెరిఫెరల్ ఇంటర్వెన్షన్
- ఇమేజింగ్ గైడెడ్ (ఐవియూస్, ఓసిటి) కాంప్లెక్స్ కరోనరీ ఇంటర్వెన్షన్
- సీమెన్స్ 128 స్లైస్ - కరోనరీ CT యాంజియోగ్రామ్
- DYNA - CT తో కూడిన 3డి క్యాథ్ ల్యాబ్

"ఐఏబీపీ సపోర్టుతో కొత్తగా నిర్మించిన హార్ట్ ఫెయిల్యూర్ ఐసీయూ, కరోనరీ యూనిట్"

అపాయింట్‌మెంట్ కొరకు +91 70138 23198
సోమవారం - శనివారం 09 AM - 06 PM


డాక్టర్ అనురాగ్ పోలవరపు
MD DM (మద్రాస్ మెడికల్ కాలేజీ)
ఫెలోషిప్ ఇన్ కాంప్లెక్స్ కరోనరీ ఇంటర్వెన్షన్ & ఇంట్రా వాస్క్యులర్ ఇమేజింగ్ (UK),
డైరెక్టర్ — ఎండో వాస్క్యులర్ ఇంటర్వెన్షన్స్.

ఆరియా క్యాన్సర్ సెంటర్

- మెడికల్ ఆంకాలజి
- సర్జికల్ ఆంకాలజి
- కాంప్రెహెన్సివ్ క్యాన్సర్ కేర్
- మామోగ్రామ్
- క్యాన్సర్ స్క్రీనింగ్

అపాయింట్‌మెంట్ కొరకు 0863 2345 222 | సోమవారం-శనివారం 10 AM - 06 PM

డాక్టర్ స్రవంతి భైరపనేని
MD DM (మద్రాస్ మెడికల్ కాలేజీ)
కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ & డైరెక్టర్
మాంచెస్టర్ లోని క్రైస్ట్ యూనివర్సిటీ లో శిక్షణ పొందిన వైద్యులు

అన్ని ప్రైవేటు ఇన్సురెన్సులు మరియు ఈహెచ్ఎస్, సీజీహెచ్ఎస్, ఈఎస్ఐ, రైల్వే, పోలీస్, బీఎస్ఎన్ఎల్, ఆర్టీసీ & ఐటీసీ, ఏపీఎస్ పీడీసీఎల్, ఏపీ జెన్ కో, సీఏపీఎఫ్, క్యాష్-లెస్ సౌకర్యం కలదు

లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్
లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ | లలిత పీవీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ | అంకినీడు స్ట్రోక్ సెంటర్ | ఆరియా క్యాన్సర్ సెంటర్
కొత్తపేట, గుంటూరు-522001. ఏ.పీ, ఇండియా

KALYANI ADS

చినుకు రాలక..చింత తీరక..

(మొదటిపేజీ తరువాయి)

సాగుకు సిద్ధం చేసి వర్షాల కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్నామని ఐనముక్కలకు చెందిన వెంకటరామిరెడ్డి అనే రైతు తెలిపారు. ఇదే పరిస్థితి మరో వారం, పది రోజులు ఉంటే పంటలు సాగు చేయడం కష్టమేనంటున్నారు. ప్రస్తుత మృగకార్తెలో వర్షాలు ప్రతియేటా భారీగా కురుస్తాయి. గత ఏడాది కూడా ఇదే కార్తెలో వర్షాలు కురిసి పంట పొలాల్లో నీరు నిలిచాయి. అయితే ఈ సంవత్సరం సరైన వర్షాలు కురవలేదు. పొలాలకు సరఫరా చేసే విద్యుత్ సక్రమంగా ఉండడం లేదు. ఉదయం తెల్లవారుజామున పొలం బాట పట్టిన రైతులు రాత్రి తొమ్మిది గంటలైనా పొలాల్లోనే గడపాల్సి వస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు పూరై తీగలేరు కాలువకు సాగునీరు వదిలితేనే ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తెలిపారు. లేకుంటే పొలాలను బీళ్లుగా పెట్టి వలసబాట పట్టక తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు.

మళ్లీ విచారించాలి..

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో బిఎల్ఓలతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిశీలించాలని సూచించారు. అనంతరం ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సర్వే ప్రక్రియకు సంబంధించిన దస్త్రాలను ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలను అనుసరించి బిఎల్ఓలు విధులు నిర్వహించాలని చెప్పారు. పట్టణ, మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు వచ్చిన దరఖాస్తులను స్వయంగా విచారణ చేయాలని, తొలగింపుల కోసం చట్టబద్ధంగా దరఖాస్తు దారులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. బిఎల్ఓల పనితీరుపై ఎన్నికల అధికారుల పర్యవేక్షణ పెరగాలన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, ఎంపిడిఒ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బిఎల్ఓలు పాల్గొన్నారు.

హాస్టల్‌లో జడ్జి ఆకస్మిక తనిఖీ

శింగరాయకొండ : శింగరాయకొండలోని కందుకూరు రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగహాన్ని కందుకూరు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎన్.విజయబాబు శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన భోజనం రుచి చూశారు. కార్యక్రమంలో న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది శ్రీమన్నారాయణ, రవి పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన మూర్తిరెడ్డి

మూర్తిరెడ్డిని అభినందిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించబడిన ఒంగోలు మూర్తిరెడ్డి శనివారం యర్రగొండపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర ఆదిమూలపు సురేష్‌ను పార్టీ నాయకులతో కలిసి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పార్టీకి మీ సేవలు ఎంతో అవసరం. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మూర్తిరెడ్డిని కోరారు. మూర్తిరెడ్డి మాట్లాడుతూ తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, డాక్టర్ వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు పి రాములు నాయక్, మండల సచివాలయ కన్వీనర్ ఎస్ఎం జబివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

వర్షాధార పథకం కింద రూ.36 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-దొనకొండ

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద దర్శి వ్యవసాయ సబ్ డివిజన్‌లోని దొనకొండ, కొనకనమిట్ల, మర్రిపూడి, పొదిలి మండలాలకు ఒకొక్క మండలానికి రూ.9 లక్షల చొప్పున రూ.36 లక్షలు మంజూరైనట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు కె బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని ఆరవల్లిపాడు గ్రామంలో శ్రీవెంకటేశ్వర రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని రైతులతో అనేక విషయాలు చర్చించారు. అనంతరం ఆరవల్లిపాడు, పెద్దన్నపాలెం గ్రామాల్లో రైతులకు సరఫరా చేస్తున్న ఎరువులను తనిఖీలు చేసి రైతుభరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న ఎరువులను కొనుగోలు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు ఉన్నారు.

వేరు కుళ్లు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రస్తుతం ఉన్న బెట్ట పరిస్థితుల్లో వేరు కుళ్ళు తెగులు ఆశించి చెట్లు ఎండిపోవడం జరుగుతుందని యర్రగొండపాలెం ఉద్యాన శాఖ అధికారి పి ఆదిరెడ్డి తెలిపారు. శనివారం పుల్లలచెరువులోని బత్తాయి, నిమ్మ, మామిడి తోటలను పరిశీలించారు. రైతులకు వేరు కుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఉద్యాన శాఖ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

పంటలను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆత్మ పిడి, జిల్లా వనరుల కేంద్రం అధికారి కే అన్నపూర్ణ అన్నారు. మండలంలోని అరివేముల రైతు భరోసా కేంద్రంలో శనివారం రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ, ఏ డి ఏ ఈవి రమణ, ఏవో కంచం రాధ, వీఏఏ లు పాల్గొన్నారు.

కొండ్రెడ్డికి గిడుగు పురస్కారం

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని బుడ్డారెడ్డిపల్లికి చెందిన ప్రముఖ కవి, రిటైర్డ్ ఎంఇఒ కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డికి తెలుగు వ్యవహారిక బాషా పితామహుడు గిడుగు రామమూర్తి పురష్కారం వచ్చింది. ఈ నెల 29వ తేదీన గిడుగు జయంతి సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో పురష్కారాన్ని అందజేయనున్నట్లు అధికార బాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు ఆహ్వానం పంపినట్లు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయుడుగా వృత్తిలో ప్రవేశించి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాశాఖాధికారిగా పని చేస్తూ రిటైర్డ్ అయ్యారు. ఇప్పటి వరకు తెలుగు సాహిత్యంలో కవిత, వచన, నానీలు, ఆటవెలదిలో పధ్యాలు, వ్యాసాలు, పలు పుస్తకాలపై సమీక్షలు రాశారు. ఈ సందర్భంగా గిడుగు అవార్డు కావడం అభినందనీయమని అనేక మంది అభినందనలు తెలిపారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలి

శింగరాయకొండ : శింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా సుందనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో జరుగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును శనివారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వికె.సాంబశివరావు పర్యవేక్షించారు. పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని, వాటిని యువిన్ పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. పరిరక్షకుడు సయ్యద్ మసూద్‌అలీ మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు జ్వరము ఉన్న వారిని గుర్తించి కళ్లపరీక్షలకు ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, రాధిక, తేజస్వి, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

గిద్దలూరు రూరల్ : అనంతపూర్-అమరావతి జాతీయ రహదారి పై వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై గిద్దలూరు ఎస్ఐ మహేష్ శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపలని వాహనదారలకు విజ్ఞప్తి చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని సూచించారు.

గోల్డ్ మెడల్ 2023 అవార్డు అందజేత

మార్కాపురం రూరల్ : మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నందుకు గుర్తించిన న్యూ లైఫ్ థీయోలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు మార్కాపురం వాసి వంగేపురం యోబుదానంకు మదర్ థెరిసా గోల్డ్‌మెడల్ 2023 అవార్డును అందజేశారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును యోబుదానం అందుకున్నారు. ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచేదిగా ఉండగలదని అవార్డు గ్రహీత యోబుదానం తెలిపారు.

పేపర్ ప్రకటన

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.577/2021

ఆకుల అనిల్‌కుమార్ ...... వాది

వర్సెస్

ఆకుల అంకయ్య మరియు ముగ్గురు ...ప్రతివాదులు

ప్రతివాది చిరునామా:

2వ ప్రతివాది/ఆకుల మధుసూదన్ తండ్రి ఆకుల అంకయ్య, వయస్సు సుమారు 31సం॥లు, హిందూ, ప్రైవేటు ఎంప్లాయ్, గిద్దలూరు టౌన్ మరియు మండలం నివాసి, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లైయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 1వ తేదీ సెప్టెంబర్ 2023 సం॥లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమునందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ:24-08-2023

శ్రీ షేక్.యాసిన్‌బాషా
వాది తరుపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం.**9346513649**

దావా సమను

మహారాజశ్రీ చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్: 121/2022

భవనం బద్రిరెడ్డి ....వాది

కోలా శ్రీనివాసరావు వగైయిరాలు ...ప్రతివాదులు

1వ ప్రతివాది : కోలా శ్రీనివాసరావు
S/O జయరామయ్య, ఐ.ఎల్.టి.డి. కాలనీ,
కొత్తపేట, వేటపాలెం మండలం,చీరాల సి.డి..

పై నెంబరు దావాను వాది దావా బాకీ రాబట్టుకొనుటకు మీ పై దాఖలు చేసియుండగా శ్రీ కోర్టువారు పైనెంబరు దావాలో మీ హాజరు నిమిత్తము ది. 04-09-2023వ తేదీకి వాయిదావేసి యున్నారు. కావున ది. 04-09-2023వ తారీఖున ఉదయం గం.10-30 ని.లకు మీరు స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున పై నెంబరు దావాను విచారణ జరుపుదురని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఆదేశానుసారంగా
వాయిదా తేది. 04-09-2023 //

స్థలం: చీరాల
తేది 26-08-2023

సం/ **ఆసాది సత్యనారాయణ**
వాది తరుపున న్యాయవాది
ASADI SATYANARAYANA
ADVOCATE Door No. 13-17-1
Gopal Nagar, KOTHA PETA
Vetapalem Mandal, Bapatla dist

ఒరిజినల్ దస్తావేజు,
పట్టాదారు పాస్ బుక్ పోయినది.

ప్రకాశంజిల్లా, ఒంగోలు టౌన్, మంగమూరు రోడ్డు, ఇంటి నం.7-338-12/1 రులో నివాసం, కూరపాటి అంజలి దేవి భర్త వెంకటేశ్వర్లు (ఆధార్ నెం.7413-2806-4005) అను నేను తేది. 07-10-2011న ఒంగోలు స.రి . వారి కార్యాలయములో దస్తావేజు నెం.14718/2011 రుగా బెజవాడ శ్రీనివాసులు గారి నుండి విక్రయం పత్రం పొందిన ఒరిజినల్ దస్తావేజు తేది. 15-08-2023న ఒంగోలు టౌన్, మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద జెరాక్స్ తీసుకొని వస్తున్న సమయములో సదరు ఒరిజినల్ దస్తావేజు నెం. 14718/2011 మరియు సదరు ఆస్తికి, సంబంధించిన ఒరిజినల్ పట్టాదారు పాసు పుస్తకం నెం. 08U48W009000238, ఖాతా నెం. 2410 పోయినవి, కనుక సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.14718/2011 మరియు ఒరిజినల్ పట్టాదారు పాసుపుస్తకం నెం. 08U48W009000238, ఖాతా నెం. 2410 దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు గాని, ఫోన్ నెంబరుకు గాని తెలియపరచవలసినదిగా కోరుతున్నాను.

స్థలం: ఒంగోలు,
తేది: **21-08-2023**

ఇట్లు
కూరపాటి అంజలీదేవి
భర్త వెంకటేశ్వర్లు
మంగమూరు రోడ్డు
ఇంటి నెం.**7-338-12/1,**
ఒంగోలు.
సెల్ : **9705111843**

మహారాజశ్రీ ఒంగోలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్: 185/2018

పోకల రాజు ....వాది

మరియు

తోటపల్లి సుబ్బారావు(డైడ్) మరియు 2 ఇతరులు ...ప్రతివాదులు

To,
3వ ప్రతివాది
తోటపల్లి అరుణ్ కుమార్
తండ్రి (లేటు) తోటపల్లి సుబ్బారావు
హిల్ టవర్స్,సీతారాంపురం ఒంగోలు టౌన్,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మూడో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం తేదీ. 06-09-2023 కి వాయిదా వేసి, మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చిఉన్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది. లేని యడల మీ పరోక్షమున దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది 25-08-2023

ఇట్లు
షేక్ అజీజ్
న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెం: **9440187178**

పబ్లిక్ నోటీసు

బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, రావినూతల గ్రామ నివాసి **మన్నం నరసింహం** గారి కుమార్తె మరియు పులిపాటిపాపయ్య గారి భార్య అయిన **పులిపాటి లావణ్య** ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ భర్త అయిన పులిపాటి ఏసోబు కుమారుడు అయన పులిపాటి పాపయ్య గారికి పూర్వీకుల ద్వారా సంక్రమించబడి అనుభవిస్తూ, నా క్లయింట్ పేరు మీద ఒక సెటిల్మెంట్ దస్తావేజును వ్రాయించి అద్దంకి సబ్ రిజిస్టర్ వారి ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన **దస్తావేజు నెంబర్ 7682/2022** ద్వారా నా క్లయింట్‌కి సంక్రమించబడి తదాది నా క్లయింట్ సంపూర్ణ హక్కుభుక్తములు కలిగియున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థిని **"కెనిఫిన్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్"** ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైననూ సదరు ఆస్థి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యంతరాలు వున్న యెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేజులతో నోటీసు ప్రకటించిన (ఏడు) దినములలోపు, ఈ క్రింది సంతకం దారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికీ ఏ విధమైన అభ్యంతరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్థి పై ఋణము తీసుకొనగలరు గడువు తరువాత వచ్చు అభ్యర్థనలు మా క్లయింట్ గాని రుణదాతను కానీ సిద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది. **షెడ్యూల్** : బాపట్ల జిల్లా, అద్దంకి సబ్ రిజిస్టర్, కొరిశపాడు మండలం, ఇన్ సర్వే నంబరు. 593, రావినూతల గ్రామ పంచాయితీ డోర్ నెం.8-40/2 హరిజన వాడ, **అసెస్మెంట్ నెంబర్.1844** RCC గృహము, స్థలం కు హద్దులు, **తూర్పు** : పంచాయితీబజారు, **పడమర** :దేవర బజార్, **ఉత్తరం** :పులిపాటి జయపాల్ ఆస్థి, **దక్షిణం:** పంచాయతీ బజారు. ఈ హద్దుల లో 170 చ.గ లేదా 1530 చ.అ గా గల ఖాళీ స్థలము అందులో నిర్మించివున్న 1300 చ.గ. గా గల డాబా కు సంబంధించి రాకపోకలు మరియు యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా

శిఖాకొల్లి రమేష్, న్యాయవాది
A బ్లాక్, 4thఫ్లోర్, గుప్తస్ స్క్వైర్,
60 ఫీట్స్‌రోడ్, ఒంగోలు, ప్రకాశం డిస్ట్రిక్ట్
సెల్ : **9949136259**

వెలుగొండ ప్రాజెక్టుకు రూ. వెయ్యి కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వెలుగొండ ప్రాజెక్టుకు రూ. వెయ్యి కోట్లు కేటాయించి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల వాసుల ఆశాదీపం వెలుగొండ ప్రాజెక్టు అన్నారు. నిర్మాణ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తామని హామీలు గుప్పిస్తున్నప్పటికీ అందుకు అవసరమయ్యే నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అంచాల ప్రకారం రూ. 8056.94 కోట్లు కాగా ఇప్పటి వరకు ఖర్చు చేసింది 5945.97 కోట్లు, ఇంకా కావాల్సింది 2000.87 కోట్లు. ఈ నేపథ్యంలో రూ. వెయ్యి కోట్లు కేటాయిస్తేనే ప్రాజెక్టు పనులు జరిగే అవకాశం ఉందన్నారు. పనులన్నీ పెండింగ్‌లో పెట్టి అక్టోబర్‌లో ప్రాజెక్టును పూర్తి చేసి నీరందిస్తామని చెప్పడంలో గల ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. రూ. వెయ్యి కోట్లు నిధులు మంజూరు చేయాలని దేశ రాజధాని ఢిల్లీలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కందుల ప్రభాకర్, రామిరెడ్డి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలి : సిఐటియు

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం మండల వ్యాప్తంగా ఉన్న 21 పంచాయతీల్లో పారిశుధ్య పనిచేస్తున్న స్వచ్ఛభారత్ క్లాప్ మిత్రలకు పెండింగులో ఉన్న 18 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ మాట్లాడుతూ కార్మికుల పట్ల పాలకులకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీలకు సంబంధం లేకుండా క్లాప్ మిత్రలకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని అన్నారు. 10 వేలు జీతాలు పెంచుతూ ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాను ఎంపీడీవో కార్యాలయం అధికారి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, వి గురవయ్య, చిన్నకోటయ్య, గాలెయ్య, డి. దానం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా 'సమావేశం'

గైర్హాజరైన ప్రజా ప్రతినిధులు

ప్రజాశక్తి-వెలిగండ్ల

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోరం ఉంటేనే మండల సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉంది. కాని వెలిగండ్ల మండల పరిషత్ అధికారులు సమావేశానికి కావాల్సినంత మంది సభ్యులు హాజరు కాకపోయిన సమావేశం నిర్వహించడం గమనార్హం. విచిత్రం ఏమిటంటే శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ సమావేశానికి హాజరవుతారని సమాచారం రావడంతో అసమ్మతి నేతలైన జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, మండల స్థాయి వైసిపి నాయకులు, సర్పంచులు గైర్హాజరయ్యారు. శనివారం ఎంపిపి రామన మహాలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. నిబంధనల ప్రకారం ఆరుగురు ఎంపిటిసిలు హాజరైతేనే సమావేశం నిర్వహించాల్సి ఉండగా కేవలం ఎంపిపి మహాలక్ష్మి, గన్నవరం ఎంపిటిసి, వైస్‌ఎంపిపి తాతపూడిమేరి పుష్ప, పి.రాళ్ళపల్లి ఎంపిటిసి గిద్ద తిరుపతమ్మ, ఇమ్మడిచెరువు ఎంపిటిసి గురవయ్యలు మాత్రమే హాజరయ్యారు. వీరితోనే సమావేశం నిర్వహించారు. కోరం లేకపోయినా సమావేశం జరిగినట్లు కొన్ని సోషల్ మీడియాలో రావడంతో మండల అధికారులు హుటాహుటిన సిబ్బందిని సభ్యుల ఇండ్లకు పంపి సంతకాలు సేకరించారని సోషల్ మీడియాలో వార్తలొచ్చాయి. ఈ సమావేశానికి 21 మంది సర్పంచులలో ఐదుగురు సర్పంచులు హాజరయ్యారు. సమావేశానికి వెళ్ళిన ఒరిగేదేముందన్న ఉద్దేశ్యంతో సమావేశానికి హాజరు కాలేదని విశ్వసనీయ సమాచారం. అసమ్మతితో హాజరు కాలేదా లేక సమస్యలు పరిష్కరించలేనప్పుడు సమావేశాలు హాజరు కావడం ఎందుకని హాజరు కాలేదా అని చర్చనీయాంశంగా మారింది.

హాజరైన వారితోనే సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు శనివారం నగరంలోని లాయర్‌పేట, నిర్మల్ నగర్ సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయా సచివాలయాలలో సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించారు. సిబ్బంది మూమెంట్ రిజిస్టర్ ఉపయోగించనందున వారికి షోకాజ్ నోటీసులు జారి చేయాలని సిబ్బంది అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగి పనిమీద బయటకు వెళ్లేటప్పుడు తప్పని సరిగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో వసూలు చేస్తున్న ఆస్తిపన్ను, కుళాయి పన్నుల గురించి సమీక్షించారు. కుళాయి పన్నుల వసూళ్లలో లాయర్‌పేట సచివాలయం 12శాతం, నిర్మల్ నగర్ సచివాలయం 23శాతం మాత్రమే వసూలు చేశారని, ఈ వసూళ్ళు నెలవారి అంచనాలు అందుకునేలా ఉండాలని ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్ల మీద కూడా దృష్టి సారించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

పారిశుధ్య పనులు పరిశీలన :

పారిశుధ్య పనులు పర్యవేక్షణలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు శనివారం ముక్తినూతలపాడు ప్రాంతంలో పర్యటించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ను ఆదేశించారు. కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టకపోయినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తను మూడు బుట్టల విధానంలో ఆటోలకు ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లలో వెనుకబడి ఉన్నారని శానిటరీ ఇన్స్‌పెక్టర్, సచివాలయ శానిటరీ సెక్రటరీ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. క్లాప్ యూజర్ చార్జీలను 100శాతం వసూలు చేయాలని చెప్పారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ మిరియం శ్రీను, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

నూతన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల కేంద్రమైన వెలిగండ్లలో శనివారం నూతనంగా నిర్మించే సింగిల్‌విండో కార్యాలయానికి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ శంకుస్థాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రయివేటు భవనాలలో ఈ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. దాతలు మల్లెబోయిన ప్రసాద్ ముందుకు కార్యాలయ నిర్మాణానికి స్థలం ఇవ్వడంతో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎంపిపి రామన మహాలక్ష్మి, వైస్‌ఎంపిపి మేరి పుష్ప, మాజీ జడ్‌పిటిసి రామన తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు నాగూర్‌యాదవ్, ఎలిక రమణయ్య, మేడం ఆదిరెడ్డి, ఎలిక నారాయణ, జేమ్స్, దమ్ము కేశవులు, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు అంజయ్య రోడ్‌లోని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ నందు నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత సంతాన సాఫల్యత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్ సుద్దపల్లి యామిని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సంతానలేమి స్పెషలిస్ట్ డాక్టర్ దీపిక బొప్పన చేత ఉచిత కన్సల్టేషన్, ఉచిత స్కాన్, ఉచిత ఐయుఐ చేయబడుతుందని తెలిపినారు. కావున ఈ అవకాశాన్ని ఒంగోలు, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు అను 8309772896 సెల్ నంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా చిన్నారికి ఉచితంగా వైద్యం చేయిస్తా

ప్రజాశక్తి-మద్దిపాడు

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 9 ఏళ్ల పాపకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చికిత్స చేయిస్తానని ఏపీ ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు హామీ ఇచ్చారు. మండలంలోని వెల్లంపల్లి, గుండ్లపల్లి, మద్దిపాడు, ఘడయపుడి, గార్లపాడు, నాగన్నపాలెం గ్రామాల్లోని ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. నాగన్నపాలెం ఎస్సీ కాలనీలో 9 ఏళ్ల పాపకు గుండె సంబంధిత వ్యాధి ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చికిత్స చేయిస్తానని, మీరు ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. మద్దిపాడులో క్యాన్సర్ వ్యాధిన పడిన ఆశ వర్కర్‌కి ఆరోగ్య శ్రీ వైద్యం అందించడంతోపాటు 15 సార్లు కీమోథెరపీ జరిగిందని అందుకుగాను ఆరోగ్య ఆసరా కింద సుమారు రూ.75 వేలు తమ అకౌంట్లో పడ్డాయని ఆశా వర్కర్ తెలిపారు. ఆయన వెంట స్థానిక పిహెచ్‌సి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఉన్నారు.

మానసిక క్షోభతో వ్యక్తి ఆత్మహత్య

బాపట్ల రూరల్ : భార్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందినప్పటి నుంచి మానసిక క్షోభ కు గురైన భర్త సముద్రంలో మునిగి దుర్మరణం పాలైన సంఘటన శనివారం బాపట్ల మండలం పాండురంగ పురం సముద్ర తీరం వద్ద జరిగింది. మృతుని తల్లి నాగమ్మ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం వేటపాలెం మండలం పాపాయిపాలెం కు చెందిన పులి శ్రీనివాసరావు (37) పొలం పనులకు, భవన నిర్మాణ పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాసరావుకు ఇద్దరు కుమారులు. మే నెలలో భార్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో శ్రీనివాసరావు మానసికక్షోభకు గురయ్యాడని తెలిపారు. దీంతో శనివారం సముద్రతీరంలో మృతి చెంది విగతజీవిగా పడి ఉన్నాడని తెలిపారు. దీనిపై బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని సిఐ జి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ నాగశివారెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి నలుగురికి గాయాలు

మేదరమెట్ల : ముందుగా వెళుతున్న లారీని కారు ఢీకొనడంతో ఒకరు మతి చెందగా నలుగురికి గాయాలు అయిన సంఘటన శనివారం కొరిసపాడు ఫ్లైఓవర్ వద్ద సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోనికి వెళితే చెన్నై నుండి ఝూర్కండ్ వెళుతున్న లారీ ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా పక్కకు తిప్పడంతో వెనుకగా వస్తున్న కారు అదుపు తప్పి లారీని ఢీకొంది. ఈ ఘటనలో మృతురాలు మల్లేశ్వరి శ్రీనివాస్ (40) అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురికి గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పంపించారు. సంఘటన స్థలాన్ని అద్దంకిరూరల్ సీఐ ఉమేష్, మేదరమెట్ల ఎస్సై నాగ శివారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మ హత్య

చీరాల : పట్టణంలోని పాపారాజుతోటలోని కాంప్లెక్స్ వద్ద చెట్టుకు ఉరేసుకొని ఓ యువకుడు బలవర్మణానికి పాల్పడ్డాడు. మృతుడు నేపాల్ దేశానికి చెందిన సుశాంగ్ (20)గా పోలీసులు గుర్తించారు. కూలి పనుల కోసం ఇక్కడికి వచ్చాడు. నేపాల్‌కు చెందిన కొంతమంది తమ కుటుంబ సభ్యులు పాపరాజుతోటలో అద్దెకు ఉంటారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఒకటో పట్టణ సీఐ మల్లికార్జునరావు సంఘటన స్థలానికి చేరుకొని యువకుని మృతిపై బంధువుల నుంచి పలు వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు.

లారీ డోర్‌కు తాళం కాకుండా గుడ్డతో ముడివేసిన దృశ్యం

టన్నుల రాళ్లను గుడ్డ ముక్క ఆపుతుందా.?

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం : కృష్ణపట్నం పోర్టుకు చీమకుర్తి నుంచి నిత్యం టన్నుల కొద్దీ రాళ్లు లారీల్లో వెళుతున్నాయి. లారీల్లో పరిమితికి మించి రాళ్లు వేసుకొని వెళుతుండటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. దీనికి తోడు కొన్ని లారీల్లో డోర్లు కూడా సరిగ్గా ఉండటం లేదు. శనివారం టన్నుల కొద్దీ రాళ్లను తీసుకొనే ఓ లారీ డోర్‌కు తాళం కాకుండా గుడ్డతో ముడేశారు. టన్నుల రాళ్లను ఈ గుడ్డ ముక్క ఆపుతుందా.? అని ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్లను అభినందిస్తున్న దేవరాజు

పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి - చీరాల

పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తాము కృషి చేస్తున్నట్లు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. షుగర్ వ్యాధితో బాధపడే వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించడమే లక్ష్యంగా తమ హాస్పిటల్ పర్మినెంట్ డాక్టర్ల వైద్య బృందంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ మిధున్ కుమార్ చౌదరి, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ చైతన్య చౌదరి వైద్య సేవలను అందిస్తూ వున్నారని తెలిపారు. చీరాల క్షీరపురి రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 85మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి అధ్యక్షులు కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, బాచిన నాగమల్లేశ్వరరావు, డాక్టర్ విజయకుమార్, రావి వెంకట రమణారావు, హాస్పిటల్ జనరల్ మేనేజర్ తాడివలస సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా జడ్జి భారతికి జ్ఞాపిక అందజేస్తున్న న్యాయవాదులు

చీరాల కోర్టును తనిఖీ చేసిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక సినియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రకాశం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి భారతి విజిట్ చేశారు. ఈ సందర్భంగా అమెకు బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు అధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా అహ్వానించి శాలువాతో సత్కారించారు. అనంతరం మధర్ థేరిస్సా జయంతి సందర్భంగా మదర్ చిత్రపటాన్ని జడ్జి భారతి చేతుల మీధుగా అవిష్కరించారు. జూనియర్ న్యాయవాదులకు సివిల్ ప్రోసిజర్ బుక్స్ ను అందజేశారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారనికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమలో న్యాయమూర్తులు సుధా, నిషాదానాజ్, న్యాయవాదులు కె భానుప్రకాష్, శశికిరణ్, ఎం రవికుమార్, షేక్ సిరాజ్, తారకరామారావు, ఎం సతీష్‌రెడ్డి, టి శకుంతల, బి బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కల్పిస్తున్న సూర్యనారాయణ

ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని పావులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై సిఐ వి సూర్యనారాయణ అవగాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మమేకమై పోలీసు వ్యవస్థ సమాజానికి ఏవిధముగా ఉపయేగపడుతుందనేది వివరించారు. బాలికల పట్ల గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఆడపిల్లలకు కలిగే అసౌకర్యాలు, ఎదురవుతున్న వివక్షలు, ఏ విధముగా ఎదుర్కోవాలనే అంశాలు వివరించారు. ఎవరిని నమ్మాలి, ఎవరిని నమ్మకూడదనే అంశాలు వివరించారు. తల్లదండులు, గురువులతో ఎలా ఉండాలో చెప్పారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కొందరు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్, పావులూరు మహిళా పోలీస్, హెచ్ఎం మెరికెనపల్లి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయం : ఎంఇఒ

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు బహుముఖ ప్రజ్ఞ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ కృషి అభినందనీయమని ఎంఇఒ ఎస్ నిరంజన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ, యుటీఎఫ్, జెవివి ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన బహుముఖ పోటీల్లో ప్రతిభకనపరిచిన విజేతలకు బాపట్ల సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందనకు ఆయన హాజరయ్యారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ అధ్యక్షత వహించారు. నిరంజన్ మాట్లాడుతూ లక్ష్యసాధనలో విద్యార్థులు కృషి పట్టుదలతో భవిష్యత్తులో రాణించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడటంతోపాటు నిరంతరం మారుతున్న సమాజంలో విద్యార్థులు సామాజిక బాధ్యతతో సమాజాన్ని చైతన్యపరిచే దిశగా చదువుల్లో రాణించాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని అన్నారు. మూఢనమ్మకాలకు తావు లేకుండా సమాజంలో జరిగే ప్రతి మార్పును శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేయాలన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన విద్యార్థుల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ నిరంజన్

ఇసుక అక్రమ రవాణాని ఆపండి

ప్రజాశక్తి - వేటపాలెం

కలెక్టర్‌కు విన్నవిస్తున్న నేతలు

చిన్నగంజాం సొన భూముల్లో జరుపుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలని కలెక్టర్ రంజిత్ భాషకు సిపిఎం, జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా దస్త్రాలను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జనసేన రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్, సిపిఎం కార్యదర్శి జి ప్రతాప్ కుమార్ కలిశారు. వ్యవసాయ భూముల్లో ఇసుక తవ్వకాలు చేస్తున్నారని వివరించారు. భవిష్యత్తులో నీటి అవసరాలకు ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు నివేదిక ఇవ్వాలని తాసిల్దార్ పార్వతిని ఆదేశించారు.

నారాయణభట్టుకు బిసి నేతల సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల

బట్టును సన్మానిస్తున్న బిసిలు

మదర్ థెరిసా జయంతోత్సవ వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బిఎస్ నారాయణ భట్టును ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జువ్వ శివరామ్, జిల్లా కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, న్యాయ సలహాదారుడు ఎ నటరాజన్, కార్యదర్శి మారం రవి కుమార్, ఫణికుమార్, తెల్లమేకల యశ్వంత్, మారం భాను, భాస్కర్, సాంబయ్య, పాశం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'పాల వెల్లువ' ద్వారా రుణాలు

ప్రజాశక్తి - అద్దంకి

జగనన్న పాల వెల్లువ రుణాల పై మండలంలోని దేనువుకొండలో పసు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ టి పద్మ అధ్యక్షతన శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిఏహెచ్ ఓ డాక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ ద్వారా తక్కువ వడ్డీకి రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా 20మంది నుండి రుణాలకోసం దరకాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌పి ఎం శివకృష్ణ, ఎంపిడిఓ దేవసేనకుమారి, పశుసంవర్ధక ఏడిఏ, అద్దంకి, బొమ్మనంపాడు పశుసంవర్ధక శాఖ వైద్యులు, సొసైటీ అధ్యక్షులు రామిరెడ్డి, వైసిపి నాయకులు ఆదిరెడ్డి పాల్గొన్నారు.

స్వార్థపూరిత చర్యల వల్ల అప్రతిష్ట

ప్రజాశక్తి - పర్చూరు

ప్రాంతీయాభివృద్ధి సంఘంలోని కొందరు సభ్యులు స్వార్థంతో వ్యవహరించటం వలన అప్రతిష్ట కలుగుతుందని సంఘం ఉపాధ్యక్షులు కృష్ణంశెట్టి బసవరాజు, చింతగుంట శ్రీనివాసరావు, ఏవి కృష్ణ, కె ప్రసాద్, కె సురేష్, బాబూజీ అన్నారు. జూనియర్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేందర సిబ్బంది పోస్టులు అమ్ముకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. పాలక వర్గ సభ్యులలో చాలా మందికి ఎన్ని పోస్టులు వచ్చాయో, ఎంతకు అమ్ముకున్నారో, వాటి భర్తీ ఎలా జరిగిందో కూడా తెలియదని ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాభివృద్ధి సంఘం నలుగురు లేదా ఐదుగురి చేతుల్లోనే ఉందని, వారిలో ఎక్కువ మంది ఐఎల్‌టిడి కంపెనీ విద్యాభివృద్ధి కొరకు ఇచ్చిన స్థలంలో ఏదో ఒక విధంగా నిర్మాణాలు చేసుకొని లాభపడుతున్నవారేనని ఆరోపించారు. ఆరోఫణలపై రాతపూర్వక ఫిర్యాదు చేశామని తెలిపారు.

విద్యార్థికి రోటరీ చేయూత

ప్రజాశక్తి - చీరాల

వేటపాలేంకు చెందిన కంచెర్ల ద్వారకా అనే బిఎఎల్ఎల్‌బి విద్యార్థికి చదువు నిమిత్తం స్థానిక రోటరీ భవనంలో రూ.11వేల నగదు శనివారం అందజేశారు. న్యాయవిద్య పూర్తి చేసి పేదలకు న్యాయ సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, బి హేమంత్ కుమార్, పోలుదాసు రామకృష్ణ పాల్గొన్నారు.

సహృదయ ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నిత్యావసరాలు ఇస్తున్న నేతలు

వెల్లటూరులో అత్యచారనికి గురైన చిన్నారి కుటుంబానికి అమెరికాకు చెందిన సహృదయ ఫౌండేషన్ సభ్యులు శనివారం రూ.10వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు టి కృష్ణమోహన్ మాట్లాడుతూ చిన్నారిపై ఆత్య చారనికి పాల్పడిన వ్యక్తిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తక్షణం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాకా వెంకట నారాయణ, సిపిఎం నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, వి వెంకట్రామయ్య, జి నాగరాజు ఉన్నారు.

మెడికల్ సీట్ల వ్యాపారం హేయం

ప్రజశక్తి - చీరాల

రాష్ట్రంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో 50శాతం సీట్లను అమ్ముకొంటు విద్యా వ్యాపారం చేస్తుందని, బహుజన కులాలకు చాలా నష్టమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి అన్నారు. ఎస్సి, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్స్ లో రిజర్వేషన్ లేకుండ చేశారని అన్నారు. అధికారం లేని పదవుల్లో బహుజనులను పరిమితం చేశారని అన్నారు. మణిపూర్‌లో దారుణాలు జరుగుతున్నా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరెత్తకపోవడం బాధాకరమని అన్నారు. చీరాల ఐక్యనగర్‌లోని బిఎస్‌పి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రెపాటి రవి, సిర్రా భగత్ సింగ్, దుడ్డు భాస్కరరావు, షేక్ షరీఫ్, మహేంద్ర, వంశీ, కాటి, మార్కు, దానియేలు, జగన్మోహన్, అనిల్, కోరేష్ పాల్గొన్నారు.

31న పర్చూరులో జాబ్ మేళా

ప్రజాశక్తి - పర్చూరు

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలో ఈ నెల 31న స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా గోడ పత్రికను వైసిపి ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ విడుదల చేశారు. వివరాలకు 9988853335 , 9966919485, 6302764962 సంప్రదించాలని కోరారు.

300రోజుకు అన్నా క్యాంటీన్

బాపట్ల : టిడిపి ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 300రోజుకు చేరింది. కర్లపాలెంకు చెందిన కస్తూరి ఫర్నీచర్స్ డి నాగమారుతి పుట్టిన రోజు సందర్భంగా ఆమె భర్త డి కొండలరావు, మద్రి చక్రవర్తి, ఆషా ఆర్థిక సహకారంతో 350మంది పేదలకు శనివారం అన్న అన్నదానం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకట్రావు, బూర్లె రామసుబ్బారావు, ధారా అశోక్, గోవిందు పాల్గొన్నారు.ద

మంత్రిపై వ్యాఖ్యలకు ఖండన

భట్టిప్రోలు : వేమురులో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి నాగార్జున ఓట్లు తొలగించాలని చెప్పినట్లు టిడిపి నాయకులు టి సాయిబాబా వ్యాఖ్యానించటాన్ని తీవ్రంగా ఎంపిపి డి వి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి ఖండించారు. తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. సంక్షేమ పథకాలతో ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, అది చూసి ఓవర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఎంపిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైస్ ఎంపిపి కె పిచ్చయ్య శాస్త్రి, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష

వేటపాలెం : ప్రకృతి వ్యవసాయం చేయించడానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని డిపిఎం వినగానే వాణిశ్రీ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలోని ఐసిడిఎస్ సమావేశాలు నందు ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఒ ఐ కాశీవిశ్వనాథం, ఎస్‌పిఎం యుఆర్‌సి వెంకట్రావు, అడిషనల్ డిపిఎం ప్రేమ్‌రాజ్ పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వే

భట్టిప్రోలు : బడి మాని బడి బయట ఉన్న విద్యార్థుల సర్వేని సెప్టెంబర్ 4నాటికి పూర్తి చేయాలని డిఇఒ పివిజె రామారావు కోరారు. స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాలలో శనివారం వేమూరు, రేపల్లె నియజకవర్గాల్లోని మండలాల ఎంఇఓలతో సమావేశం నిర్వహించారు. బడి మానేసిన విద్యార్థుల వివరాలు తెలుసుకుని తిరిగి బడికి వచ్చే విధంగా చేయాలని చెప్పారు.

నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ బాబురావు

నోటు పుస్తకాలు పంపిణీ

వేటపాలెం : విద్యార్థులు చిన్నతనం నుండి సేవాభావం కలిగి ఉండి, పెద్దలు, గురువుల ఎడల వినయ విధేయతలతో మెలగాలని చీరాల ప్రేమ హాస్పటల్ డాక్టర్ ఐ బాబురావు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జీవీకేసీ హాస్టల్లో 50మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను శనివారం అందజేశారు. మదర్ తెరిసా పుట్టినరోజు సందర్భంగా నిరుపేద విద్యార్థులకు అందజేయడం సంతోషంగా ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బట్ట మోహనరావు, కార్యదర్శి ఏవి సురేష్, హెచ్ఎం వి దుర్గాప్రసాద్, రాఘవేంద్ర స్వామి, ప్రతి వెంకట సుబ్బారావు, పొగడ దండ రవికుమార్, డాక్టర్ కారంచేటి శివరామకృష్ణ, ఖదీర్ భాష, ఉపాధ్యాయులు ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సబ్జా పుష్పవల్లి పాల్గొన్నారు.

బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం బూచేపల్లి నివాసంలో, బూచేపల్లి కమలాకరరెడ్డి పార్కులో జరిగిన వివిధ కార్యక్రమాలలో జిల్లా నలుమూలల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు, వైసిపి కార్యకర్తలు ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బాలికల జల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ముందుగా పార్కులో జరిగిన కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి స్మృతిపథంలో ఆయనకు నివాళులు అర్పించారు. అక్కడ వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తల నడుమ భారీ కేక్‌లు కట్ చేశారు. కార్యక్రమాలలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మేరుగ నాగార్జున ఫోను ద్వారా వెంకాయమ్మకు శుభాంక్షలు తెలిపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ తనయుడు విశాల్, జిల్లా పరిషత్ సిఈఓ జాలిరెడ్డి, డిప్యూటీ సిఈఓ హనుమంతరావు, చీమకుర్తి జడ్‌పిటిసీ వేమా శ్రీనివాసరావు, తహశీల్దారు పిన్నిక మధుసూదనరావు, చీమకుర్తి సొసైటీ అధ్యక్షులు జి ఓబులరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైస్ ఛైర్మన్ బి వెంకటరెడ్డి, వైసిపి నాయకులు సిహెచ్ మస్తాన్‌రెడ్డి, జివి ప్రసాదరెడ్డి, వివిధ మండలాలల జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు ఆమెకు అభినందనలు తెలిపారు.

దర్శి: జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు దర్శిలో ఘనంగా జరిగాయి. వైసిపి దర్శి నియోజకవర్గ నాయకులు చీమకుర్తిలో బూచేపల్లి వెంకాయమ్మను, బూచేపల్లి శివప్రసాదరెడ్డిని కలిసి గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం

కురిచేడులో కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సుధాకరబాబు

నుంచి అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లారు. దర్శిలో పెద్దఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దర్శిలో గడియార స్తంభం సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో తాళ్లూరు మాజీ ఎంపిపిలు కె మధుసూదనరెడ్డి, కోట రామిరెడ్డి, గోళ్లపాటి మోషే, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, దర్శి నాయకులు వెన్నపూస బాపిరెడ్డి, డాక్టర్ బాషా, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, కురిచేడు జెడ్‌పిటిసి నాగిరెడ్డి, గువ్వల శ్రీనివాసరెడ్డి, రాజశేఖరరెడ్డి, రవీంద్రారెడ్డి, ముండ్లమూరు నాయకులు చింతల శ్రీనివాసరెడ్డి, బంకా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: కురిచేడు మండలంలో వైసిపి ఆధ్వర్యంలో శనివారం ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పడమర వీరాయిపాలెంలోని కరుణా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్, పల హారాలు పంపిణీ చేశారు. వృద్ధుల పోషణార్థం ఇందూరి వెంకటనర్శిరెడ్డి రూ.1000 నగదు ఆశ్రమ డైరెక్టర్ కాశయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి నుసుం వెంకట నాగిరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు గోగులమూడి లింగారెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, బొరిగొర్ల చిన్న గోవిందు, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, నుసుం ప్రతాప్‌రెడ్డి, పాతకోట వెంకటరెడ్డి, నారు శ్రీనివాసులురెడ్డి, పెండేల గురునాథం, కాట్రెడ్డి నాగిరెడ్డి, ఆసుపల్లి భాస్కర్‌రెడ్డి, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, పోకూరి సుబ్బారావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదినోత్సవం సందర్భంగా చీమకుర్తిలోని వారి నివాసంలో ప్రకాశం జిల్లా జడ్‌పిటిసిల సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట దర్శి మాజీ శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరిరెడ్డి, హెచ్‌ఎం పాడు జడ్‌పిటిసి దద్దాల నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కరిస్తున్న వైసిపి తాళ్లూరు నాయకులు

వెంకాయమ్మకు వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు

అనకర్లపూడిలో మహాశక్తి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి-కొండపి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి పాటి సీతమ్మ, మండల మహిళా అధ్యక్షులు బొద్దులూరి ప్రసన్న లక్ష్మి అన్నారు. శనివారం నాడు మండలంలోని అనకర్లపూడి గ్రామంలో చేపట్టిన మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టో కర పత్రాలను మహిళలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారం లోకి రాగానే 18 ఏళ్లు నిండిన ప్రతి సోదరికి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేలు అందించనున్నా రని తెలిపారు. అలాగే మహిళలకు దీపం పథకం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ప్రతి ఏడాది రూ.20 వేలు, నిరుద్యోగ యువతకు భృతి రూ.3 వేలు అందించనున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ఉపాధ్యక్షురాలు మంగమ్మ, అనకర్లపూడి గ్రామ మహిళలు, మండల పార్టీ అధ్యక్షులు బి యలమందనాయుడు, బత్తుల నారాయణ స్వామి, వీరబోగువసంతరావు, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణా రెడ్డి, టిడిపి నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

బీసీ కాలనీలో టిడిపి మహాశక్తి

ప్రజాశక్తి-పొదిలి: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పొదిలి బీసీ కాలనీలో టిడిపి ఆధ్వర్యంలో మహాశక్తి, భవిష్యత్తు గ్యారం టీ, మినీ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే వారికి ఏడాదికి 15 వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్త్రీనిధి కింద నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు రూ.3,000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, ముల్లా ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, డిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ ఎంపిటిసి ఇమాం సాహెబ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అవార్డు స్వీకరించిన వైద్యులు శివాజీ

ఆయుర్వేద వైద్యులు శివాజీకి డాక్టరేట్

ప్రజాశక్తి-పొదిలి: హెచ్ఎస్‌సి యూనివర్సిటీ వివిధ రంగాల వారికి వారి ప్రతిభ, వారు చేసిన సేవలను గుర్తించి కొందరికి డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా పొదిలికి చెందిన ఆయుర్వేద వైద్యులు దరిశి శివాజీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

ప్రకృతి ఒడిలో చిన్నారుల సందడి

ప్రజాశక్తి-కంభం రూరల్

పక్షుల కిలకిలారావాలు, సెలయేటి గలగలలు, పంట చేల పచ్చదనాలు, వృక్ష జాతుల వివరాలు ఆ పంతులమ్మకు బోధనోప కరణాలు. పాఠ్యాంశాలను ప్రకృతిలో మమేకం చేసి, శాస్త్రీయ దృక్పథాలను సాదృశ్యంగా వివరించే సత్తా ఆ తెలుగు ఉపాధ్యాయురాలి సొంతం. ఆమే ప్రకాశం జిల్లా కంభం మండలం లోని హజరత్‌గూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకవీటి సరోజ మేడం. బోధనలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ, విద్యార్థి జీవిత చక్రంలోని బాల్య స్మృతులకు బాసటగా, తీపి జ్ఞాపకాల ఆకృతులకు ఆనవాలు గా అక్షరయజ్ఞం ప్రారంభించి, అందరి మన్నన లు అందుకుంటున్న ఆమె అంకితభావం ఆదర్శనీయం. పాఠం ఏదైనా సంబంధిత పరిస రాలను అన్వేషించి క్షేత్ర పర్యటనతో పాఠ్యాం శాలపై సమగ్ర అవగాహన కల్పించి ఔరా

అనిపించేలా తనదైన శైలిని ప్రతిబింబించడం ఆమె నైజం. ఏడో తరగతిలో మర్రిచెట్టు, ఎనిమిదో తరగతిలో నా యాత్ర పాఠాలను బోధించే సందర్భంగా సొంత ఖర్చులతో విద్యార్థులతో కలిసి ఆయా ప్రదేశాలలో పర్యటించి బోధించడం ద్వారా వైవిధ్య బోధనా లక్ష్యాలను సాధించగలుగుతున్నారు. ఈ తరహా వినూత్న బోధనా ప్రక్రియలతో పాఠశాలలో హాజరు శాతాన్ని పెంపొందించడం విశేషం.

ఈఓఆర్‌డి చెన్నారావుకు ఘన సన్మానం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్: గిద్దలూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈఓఆర్డిగా విధులు నిర్వహిస్తున్న చెన్నారావును గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి అధ్యక్షతన శనివారం ఘనంగా సన్మానించారు. ఈఓఆర్డిగా చెన్నరావు ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయనకు ఉత్తమ సేవా పురస్కారం అందించింది. ఈ సందర్భం గా ఎంపీడీఓ హేమలత దేవి, ఎంపిపి కడప లక్ష్మి, మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డిలు శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి భూతేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాడు: సంతనూతలపాడు మండల పరిధిలో గల మంగమూరులో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు చేపట్టిన గడప గపడకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం రెండో రోజుకు చేరుకుంది. అభిమానులు, నాయకులు, ఆయనకు పూలమాలలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు దుంప చెంచురెడ్డి, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ... భవిష్యత్తుకు గ్యారెంటీ

ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ.. కార్యక్రమంలో కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్య పాల్గొన్నారు. గత మహానాడు వేదికగా భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వామి, సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని అన్నారు. ముఖ్యంగా యువత, మహిళ, రైతు సంక్షేమం దిశగా టిడిపి అధ్యక్షుడు మినీ మేనిఫెస్టో ప్రకటించిన నేపథ్యంలో ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని వారు అన్నారు.

ర్యాగింగ్.. చట్టరీత్యా నేరం: జడ్జి

ప్రజాశక్తి-గిద్దలూరు: ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు చట్టాన్ని తెలుసుకుని మసులుకోవాలని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి దేవేం దర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాయి చైతన్య డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ర్యాగింగ్ అనే అంశం మీద ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి దేవేంద్రర్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ చేయ డం వల్ల కలిగే అనర్థాలపై కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థు లు చట్టాన్ని తెలుసుకుని మసులుకోవడం మూలంగా బంగారు భవిష్యత్తుకు ఎలాం టి ఇబ్బందులు ఉండవని, ఆనందంగా గడపవచ్చని అన్నారు. సీనియర్స్, జూని యర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడడం చట్టాన్ని అతిక్రమించినట్లు అవుతుంద న్నారు. అందరు విద్యార్థులూ ఒక కుటుం బంలా కలిసిమెలిసి ఉండాలని, తోటి విద్యార్థులను ఇబ్బంది పెట్టడం, మానసి కంగా ఒత్తిడికి గురి చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు ఏ తిరుమల ప్రసాద్, ఎం పిచ్చయ్య యాదవ్, కళాశాల లెక్చరర్ శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ కరుణాకర్‌ను సన్మానిస్తున్న మద్దిశెట్టి వేణుగోపాల్

టీటీడీ ఛైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తిరుపతి తిరుమల దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని శనివారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకరరెడ్డిని కలిసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

29న బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పామూరు

రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి చేపట్టిన రాష్ట్ర బస్సు యాత్ర ఈ నెల 29వ తేదీన కనిగిరి చేరుకుంటుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి ప్రభాకర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కనిగిరిలోని అనీఫ్ స్తూపం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి అనంతరం పామూరు బస్టాండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక గుజ్జుల యలమందారెడ్డి భవన్ సిపిఐ ఆఫీసులో బస్సు యాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ఈరోజు మోడీ ప్రభుత్వం కారుచౌకగా బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతోందని అన్నారు. అలాగే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ తరుణంలో కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు ఈ బస్సు జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, మేధావులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జాతాను జయప్రదం చేయాలని కోరారు. ఈ గోడపత్రిక విడుదల చేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు, ఏఐటీయూసీ నాయకులు వెంకటరెడ్డి, నరసింహారావు, ప్రసాదు ట్రాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన దామచర్ల సత్య

ప్రజాశక్తి-కొండపి

కొండపి పంచాయతీలోని కట్టావారిపాలెం గ్రామానికి చెందిన మామిళ్లపల్లి రంగయ్య అల్లుడు మద్రిపూడి రత్తయ్య కుమార్తె కావ్య వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్యచౌదరి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోకపోతే అన్నింటికీ అనర్హులే

ప్రజాశక్తి-కొండపి: కొండపి మండలంలో ఉన్న రైతులు ఈ ఏడాది ఖరీఫ్ 2023-24 సీజన్‌లో రైతులు సాగు చేసుకున్న పంటల వివరాలను తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రానికి వెళ్లి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్ రైతులకు తెలిపారు. శనివారం నాడు మండలంలోని చినకండ్లగుంట, కొండపి గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఏవో మాట్లాడుతూ పంట నమోదు చేయించుకోకపోతే పంటల బీమా, బ్యాంకు రుణాలు పొందడంలో అనర్హులవుతారని తెలిపారు. పంటకు గిట్టుబాటు, మద్దతు ధర పొందాలంటే పంట నమోదు తప్పనిసరి అని అన్నారు. పంట నమోదు చేపించుకోవాలంటే పంట నమోదు దరఖాస్తు ఫారం, 1బి, ఫోన్ నెంబర్, ఆధార్ జిరాక్స్‌లు వెంట తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షపాతి కృష్ణారెడ్డి

పొదిలి ఎఎంసి మాజీ ఛైర్మన్‌కు పలువురి నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

పివి కృష్ణారెడ్డి పేదల పక్షపాతి అని చీరాల శాసనసభ్యులు బలరామకృష్ణమూర్తి, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం పొదిలిలోని పివి కృష్ణారెడ్డి స్వగృహంలో ఆయన మృతదేహాన్ని వారు సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించినవారిలో మార్కాపురం, కంభం, దర్శి మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కొనకనమిట్ల, ఎంపిపిలు మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, కొనకనమిట్ల మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, ఏఎస్ఇ కెవిజి సత్యనారాయణ, వైసిపి మండల కన్వీనర్ మోరశంకర్‌రెడ్డి, బాపట్ల ఆర్‌డిఒ రవీంద్ర, తహాశీల్దార్‌లు, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వెలిగండ్ల సర్పంచి పాతకోట వెంకటరెడ్డి ఉన్నారు. కొనకనమిట్ల మండలంలోని మునగపాడు, వెలిగండ్ల గ్రామాలలో కృష్ణారెడ్డి మృతదేహాన్ని ఊరేగించారు. అనంతరం ఆయన స్వగ్రామమైన వెలిగండ్లలో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు.

నివాళి అర్పిస్తున్న చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం

నివాళులర్పిస్తున్న తహాశీల్దార్ సంజీవరావు తదితరులు

వీఆర్‌ఏ కుటుంబానికి అండగా ఉంటాం: తహాశీల్దారు

ప్రజాశక్తి-టంగుటూరు: మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వర్తిస్తున్న వరికూటి శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భం గా తహాశీల్దార్ కొల్లిబోయిన సంజీవరావు, రెవెన్యూ సిబ్బంది శనివారం వల్లూరు గ్రామానికి వెళ్లి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు తహాశీల్దార్ సంజీవరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప తహాశీల్దార్ జె శ్రీనాథ్, ఆర్ఐ రమణయ్య, పంచాయతీ కార్యదర్శి ఇత్తడి అరుణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పురస్కారాలకు దరఖాస్తులు అందజేయాలి

ప్రజాశక్తి-కనిగిరి

పేద నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు అందజేయనున్న ఉపకార వేతనాలు, ప్రతిభ పురస్కారాలకు కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులు దరఖాస్తుల అందజేయాలని కనిగిరి నాయీ బ్రాహ్మణ ఉద్యోగ సంఘ నాయకులు పి పూర్ణచంద్రరావు, కె తేజ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ప్రతిభా పురస్కారాలు కరపత్రాలను వారు ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా నాయీ బ్రాహ్మణ ఉద్యోగ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24న ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందజేస్తామని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి నుంచి పీజీ వరకు ఇంజనీర్, మెడిసిన్ తదితర విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థులు తమ బయోడేటా సెప్టెంబర్ 5 లోపు అందజేయాలని కోరారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు పూర్ణచంద్రరావు 8466959360, తేజ 950250024 లను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చింతలపూడి శ్రీనివాసరావు, సిహెచ్ సతీష్, సిహెచ్ సాగర్, కె చంద్రకుమార్, పి సూర్యనారాయణ, సిహెచ్ గణేష్, సిహెచ్ వాసుదేవరావు, కె రాజనరేంద్రలతో పాటు పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

సామాజిన తనిఖీ నిర్వహిస్తున్న దృశ్యం

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని డ్వామా పీడీ శీనారెడ్డి హెచ్చరించారు. శనివారం పెద్దదోర్నాలలో 2022-23 సంవత్సరానికి గాను 404 పనులకు రూ.11.50 కోట్లు ఉపాధి పనులు, మరో ఐటిడిఏ, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్‌లకు సంబంధించి రూ. మూడు కోట్లు వెరసి మొత్తం రూ. 14.50 కోట్ల పనులకు సామాజిక తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా పెద్దదోర్నాల, రామచంద్రకోట, కటకానిపల్లి, బొమ్మలా పురం, చెర్లోపల్లి గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో కొలతల్లో తేడా లు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ పనులలో అవకతవకలు జరిగినట్లు తేలితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఝాన్సీరాణి, ఏపీడీ భాస్కర్‌రావు, ఏపీవోలు అన్నపూర్ణ, సాంబశివరావు, డిఆర్‌పి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పి సుబ్బారావు, ఉపాధి ఈసీలు, టిఏ, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

'గ్రామ పంచాయతీ'లో అవినీతిపై విచారణ

'ఉప్పుగుండూరు' అవినీతి వెనక సూత్రధారులు, పాత్రధారులు ఎవరు? ● గ్రామంలో చర్చనీయాంశంగా మారిన వైనం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు పంచాయతీ సుమారు కోటి రూపాయల మేర అవినీతి జరిగిందని పంచాయతీ సర్పంచ్ దేవరకొండ జయమ్మ గతంలో ఒంగోలు స్పందన కార్యక్రమంలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టరు దినేష్ కుమార్, డిఎల్‌పిఓ పద్మావతి విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో పద్మావతి రెండు విడతలుగా విచారణ చేపట్టారు. శనివారం విచారణ చేపట్టగా ఒక్కొక్క అంశం వెలుగు చూస్తున్నాయి. ఇంకా విచారణ కొనసాగుతోంది. ఇదే పంచాయతీలో గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న సమయంలో అప్పట్లో ఇఓఆర్‌డి సుబ్బారావు ప్రత్యేక అధికారిగా కొనసాగారు. ఆ సమయంలో పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా కాపాడుతూ పాతబకాయిలు జమచేసి జనరల్ ఫండ్ రూ.40 లక్షలు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.47 లక్షలు ట్రెజరీలో జమ చేశారు. ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా చూశారు. దాంతో అవినీతిపరులకు ఆయన ఉంటే తమ పబ్బం గడవదని సుబ్బారావును మార్చి అప్పటి ఎంపిడిఓ రాజేష్‌ను ప్రత్యేకఅధికారిగా నియమించుకున్నారు. ఆ క్రమంలో భారీ స్థాయి అవినీతికి తెరలేపారు. ఈ విషయంపై అప్పట్లో ప్రజాశక్తి ఉప్పుగుండూరు పంచాయతీలో భాగోతం, కోటికి శఠగోపం అనే శీర్షికతో వరుస కథనాలను ప్రచురించింది. దాంతో విచారణ చేపట్టాలని అప్పటి ఇఓఆర్‌డి అయిన సుబ్బారావును డిపిఓ ఆదేశించడంతో విచారణ చేపట్టారు. ఆ సమయంలో కొన్ని రికార్డులు మాయం చేశారు. ఉన్న రికార్డుల ప్రకారం విచారణ చేయగా సుమారు రూ.25 లక్షల మేర అవినీతి జరిగినట్లు తేల్చారు. దాంతో పూర్తిస్థాయి విచారణ చేపట్టకుండా మరల ఆయన్ను బదిలీ చేయించారు. జరిగిన అవినీతి కారణంగా కార్యదర్శి, జూనియర్ అసిస్టెంట్ ఇద్దరూ సస్పెండైన సంఘటన విదితమే. వారు అవినీతి చేసిన సొమ్మును ట్రెజరీకి చెల్లించాలని కలెక్టరు ఆదేశించడంలో అప్పట్లో వారు కొంతమేర జమ చేశారు. తిరిగి 2021లో పంచాయతీ ఎన్నికలు జరగగా ఎస్‌టి రిజర్వు కావడంతో దేవరకొండ జయమ్మ సర్పంచ్‌గా గెలుపొందారు. కొంతకాలం పాలన సజావుగా సాగింది. ఆ తదుపరి అవినీతి భాగోతానికి తెరలేచింది. ఈ అవినీతి వెనక అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య ఏమి జరిగిందో ఏమో కాని వాటాలకాడ తేడాలు వచ్చి అవినీతి భాగోతం బట్టబయలైంది. దాంతో సర్పంచ్ దేవరకొండ జయమ్మ స్వయంగా పంచాయతీలో అవినీతి జరిగిందని ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టరు ఆదేశాల మేరకు డిఎల్‌పిఓ పద్మావతి విచారణ చేపట్టారు. దాంతో కొన్ని అంశాలు వెలుగు చూస్తున్నాయి. ఈ విచారణ కూడా పూర్తి స్థాయిలో జరగకుండా అడ్డుకునేందుకు చరవాణిల ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయి. విచారణ పూర్తి స్థాయిలో కొనసాగితే ఏమేర అవినీతి జరిగిందో, ఎవరి పాత్ర ఏమేర ఉంటుందో అర్థమవుతుంది. ఆ విధంగా విచారణ జరుగుతుందా లేదా అని వేచి చూడాల్సిఉంది. గతంలో ఉప్పుగుండూరు పంచాయతీకి ఉత్తమ పంచాయతీగా నాలుగుసార్లు ఎంపికైంది. అటువంటి పంచాయతీకి చెడ్డపేరు తీసుకువచ్చారని గ్రామంలో చర్చ సాగుతోంది.

విచారణ జరుపుతున్న అధికారులు

అవినీతి వెనక ఉన్నదెవరు?

ఉప్పుగుండూరు పంచాయతీలో రెండు పర్యాయాలు జరిగిన అవినీతి వెనక సూత్రధారులు, పాత్రదారులు ఎవరనే చర్చ మొదలైంది. గతంలోనూ పూర్తి స్థాయిలో విచారణ జరగకుండా అడ్డుకున్నారు. ఈసారైనా పూర్తి స్థాయిలో విచారణ జరిగితే దోషులు ఎవరో, ఎవరి పాత్ర ఎంతమేర ఉందో వెలుగు చూస్తుంది. ఆ కోణంలో విచారణ చేపట్టి అవినీతికి జరిగిన పూర్తి సొమ్మును పంచాయతీకే రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఖరీఫ్‌కు నీళ్లిచ్చి రైతులను ఆదుకోవాలి : గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

ఖరీఫ్‌కు సరిపడా నీరందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ కోరారు. నాలుగేళ్ల నుండి కాలువ గట్లపై జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడం చూస్తే రైతు పట్ల జగన్‌రెడ్డి కపట ప్రేమ అర్థమవుతుందని అన్నారు. గుండ్లకమ్మ గేట్లు ఏర్పాటు చేయకపోవడం లో కుట్రకోణం ఉందని ఆరోపించారు. వైసిపి నేతల కనుసన్నల్లో ఇసుక మాఫియా జరుగుతుందని అన్నారు. రైతులు, పేదలపట్ల సిఎంకు చిత్తశుద్ధి లేదని అన్నారు. సాగర్ నీటి విడుదలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, సాగర్ నీటిని విడుదలచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకల్లో రైతులు, ప్రజలను ఆయన కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతులను ఆదుకోవాలని, వ్యవసాయానికి సరిపడా సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయకట్టు, మాగాణి భూములకు సాగునీటిని అందించాలని అన్నారు. సాగర్ నీటి విడుదలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించి రైతులు పంటసాగు చేసుకొనుటకు ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువ పరిధిలో సుమారుగా 4,42,344 ఎకరాల ఆయకట్టు ఉండగా, ఇందులో సుమారు 1,85,486 ఎకరాలు మాగాణి భూములు ఉన్నాయని అన్నారు. అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18/0 క్రింద సుమారు 72.252 ఎకరాలు, దర్శి బ్రాంచ్ కెనాల్, ఒంగోలు బ్రాంచ్ కెనాల్ క్రింద సుమారు 1,13,234 ఎకరాల మాగాణి భూములు ఉన్నట్లు తెలిపారు. కాలువల్లో నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న నాచు, జంగిల్ తొలగించాలని కోరారు. గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయి 16నెలలైనా నేటికీ అమర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని అన్నారు. గేట్లు కొట్టుకుపోయి నీరు వృధాగా పోతుందని టిడిపి ఆందోళనలు చేస్తే ప్రాజెక్టు సందర్శించిన జలవనరుల శాఖ మంత్రి నెల రోజులలోపే గేట్లు ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పారని గుర్తు చేశారు. ఇసుక మాఫియా కోసమే గేట్లు అమర్చడంలేదని అన్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాలైన తమ్మవరం, మణికేశ్వరం, అనమనమూరు, మోదేపల్లి, నదీ పరీవాహక ప్రాంతంలో వైసిపి నేతల కనుసన్నల్లో ఇసుక మాఫియా ఇష్టారాజ్యంగా జరుగుతుందని అన్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు మిన్నకుండటం దేనికి సంకేతమని అన్నారు. రైతుల సాగునీటి సమస్య పరిష్కరించకపోతే జలవనరుల శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గొట్టిపాటి హెచ్చరించారు.

మండలికి జీవిత సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

మండలి బుద్ధప్రసాద్

సృజన 27వ వార్షికోత్సవం, పద్యశాసన ప్రతికృతి ఆవిష్కరణ 18వ వార్షికోత్సవం, వీరవల్లి రుద్రయ్య సప్తతి వేడుకల సందర్భంగా రుద్రయ్య సమర్పిత జీవిత సాఫల్య సృజన సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ రాజకీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి, మాజీమంత్రి, తెలుగు భాషాభిమాని, ప్రపంచ తెలుగు మహాసభల గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌కు 27న ఆదివారం శ్రీ శ్రీనివాస ఆర్యవైశ్యకళ్యాణ మండపంలో అందచేయ నున్నారు. స్వభాషను రక్షించు కుందాం, స్వాభిమానాన్ని పెంచుకుందాం అన్న నినాదంతో దేశ, విదేశాల్లో తెలుగుభాష గరిమను చాటుతూ తెలుగు భాషామతల్లికి ఎనలేని సేవలు అందిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్‌ను పద్యం పుట్టిన గడ్డపై, ఎర్రన నడయాడిన నేలపై సత్కరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని పురస్కార ప్రదాత వీరవల్లి రుద్రయ్య, సృజన వ్యవస్థాపక అధ్యక్షులు భూసురపల్లి వెంకటేశ్వర్లు, సృజన అవార్డ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గాడేపల్లి దివాకర దత్, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సృజన కార్యదర్శి కె అనిలకుమార సూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గోగన ఆదిశేషు

గిడుగు పురస్కారానికి 'తిమ్మన'

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వేంకట రామ్మూర్తి పురస్కారానికి బాపట్లకు చెందిన తిమ్మన శ్యాంసుందర్ ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి విజయబాబు నుండి తమకు ఆహ్వానం అందినట్లు శ్యాంసుందర్ తెలిపారు. ఈనెల 29న విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగే తెలుగు భాషా వికాస వారోత్సవాల్లో పురస్కారం అందజేస్తారని ఆహ్వాన పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

కృష్ణచైతన్యను కలిసిన తేలప్రోలు వెంకట్రావు

కృష్ణచైతన్యను కలిసిన తేలప్రోలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా కార్యనిర్వాహక సభ్యునిగా నియమితులైన మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన తేలప్రోలు వెంకటరావు ఒంగోలులో సాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, అద్దంకి వైసిపి కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్యను కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు నియామకం పట్ల మండల ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఆయన వెంట జడ్డిటిసి అడవి శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఒరుగంటి కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కొండముచ్చు దాడి

ప్రజాశక్తి - పంగులూరు

గత 4రోజుల నుండి కొండముచ్చు కొండమంజులూరు గ్రామంలో తిరుగుతూ కొంతమందిని కరవటంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈపాటికి గ్రామానికి చెందిన సందిపోగు మోహనరావు, వలపర్ల ఇర్మియా, చొప్పరపు నాగేశ్వరరావు, సుబ్బారావుతో పాటు మరికొంత మందిని కొండముచ్చు కరిచినట్లు ప్రజలు తెలిపారు. కొండముచ్చు కొంతకాలంగా జనకవరం గ్రామంలో గ్రామస్తులు తమ ఆధీనంలో ఉంచుకున్నారని తెలిపారు. అయితే నాలుగు రోజుల క్రితం తప్పించుకొని కొండమంజులూరు చేరిందని చెబుతున్నారు. అధికారులు జోక్యం చేసుకుని కొండముచ్చునుండి తమను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

బాపట్ల అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గం చైర్మన్ గరినేపూడి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎన్నిక శనివారం నిర్వహించారు. ఎన్నికలకు 8మంది పాలక వర్గం సభ్యుల్లో ఏడుగురు హాజరయ్యారు. బ్యాంకు చైర్మన్ అభ్యర్థిగా గరినేపూడి వెంకటేశ్వరరావు పేరును పాలకవర్గం సభ్యుడు అనంత నగేష్ ప్రతిపాదించారు. బొమ్మిశెట్టి హరినాధ మురళి బలపరచడంతో బ్యాంకు పాలకవర్గం చైర్మన్‌గా గరినేపూడి వెంకటేశ్వరరావు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి కె లలిత కుమారి ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియను అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి మురళి మోహన్‌రెడ్డి, రేపల్లె అసిస్టెంట్ రిజిస్ట్రార్ నిర్వహించారు. కార్యక్రమంలో

బాపట్ల బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన గర్నెపూడి

ఇనప గోళ్ళ రంగారావు, బివిఎస్ శాస్త్రి, జోగి ఆనందరావు, కె ఉమామహేశ్వరరావు, బ్యాంకు కార్యాలయ కార్యదర్శి ఎ రామగోపాల్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు

బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బైలా లోని అంశాలకు విరుద్ధంగా బ్యాంక్ చైర్మన్ ఎన్నిక సభ్యులతో నిర్వహించడం ఏమిటని కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు ప్రశ్నించారు. బ్యాంకు ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న అడ్డగోలు పరిణామాలపై విలేకరులతో శనివారం మాట్లాడారు. చైర్మన్‌గా ఉన్న కొల్లిమర్ల సత్యనారాయణ ఈ ఏడాది జూన్ 30న మరణించారని గుర్తు చేశారు. తాము చైర్మన్ హోదాలో మూడుసార్లు నిర్వహించిన సమావేశాలకు సభ్యులు హాజరు కాలేదని తెలిపారు. బ్యాంకు పాలకవర్గాన్ని రద్దుచేసి తిరిగి తాజాగా చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న చైర్మన్ పదవి ఎన్నికల అంశాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన థెరిసా

ప్రజాశక్తి - బాపట్ల

సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిస్సా జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఒకటో వార్డు బేతనీ కాలనీలో మదర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సోముల ప్రసాద్, చెన్నుపాటి హైమావతి, బీరం మరియమ్మ, రమాదేవి, నబ్బు, మునగాల మహాలక్ష్మి, కిరణ్, పిట్టా

మదర్ జయంతి సభలో నరేంద్రవర్మ

రాజారావు, సానాల నరసిం హరెడ్డి, షేక్ ఫరీద్, మందపాటి ఆంధ్రయ, దార అశోక్, వెంకటేశ్వర్లు, పరిశా రమేష్ గౌడ్, గేరా అశోక్ పాల్గొన్నారు. **రేపల్లె :** యుగోస్లేవియాలో పుట్టి కోల్‌కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని తహశీల్దార్ మల్లికార్జునరావు అన్నారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **చీరాల :** మార్కెట్ కూడలిలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ పి సుభాషిణి, ప్రజావేదిక అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, చిరంజీవి, లక్ష్మీప్రసాద్, జిలానీ, డేవిడ్ పాల్గొన్నారు.

ఎస్‌టి కాలనీకి మంచినీరు ఇవ్వరా?

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్థానిక ఎస్టీ కాలనీకి గత 16రోజుల నుండి త్రాగు నీరు రావటం లేదని, నీరు ఇస్తారా, లేదాని కొరిసపాడు సిపిఎం కన్వీనర్ ఎం ఆంజనేయులు ప్రశ్నించారు. మెదరమెట్లలో ఆయన

సిపిఎం కార్యదర్శి ఆంజనేయులు

శనివారం విలేకరులతో మాట్లాడారు. గత 10వ తేదీ నుండి నేటి వరకు మంచినీరు రావడంలేదని అన్నారు. పంచాయితీ కార్యదర్శి, ఈవోఆర్డిని కోరినా ఫలితం లేదని అన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఉద్దేశపూర్వకంగా ఎస్టీ కాలనీపై నర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు. ఎరుకల, యానాది కులస్తులనే చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. ఇన్ని రోజుల నుండి మంచినీరు రాకపోతే పట్టించుకోకుండా ఉండటం అన్యాయమని అన్నారు. పైపులైన్ పగిలితే ప్రత్యామ్నాయం చూడాలన్నారు. తాగునీళ్లు ఇవ్వకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వై రవీంద్రబాబు, కె సురేష్ బాబు పాల్గొన్నారు.

పావులూరు సర్పంచ్‌గా లుథియమ్మ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలంలోని పావులూరు పంచాయతి నూతన సర్పంచ్‌గా బొల్లెద్దు లుదియమ్మ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈనెల 19న జరిగిన సర్పంచ్ ఉప ఎన్నికలలో ఆమె

ప్రమాణస్వీకారం చేస్తున్న లుథియమ్మ

వైసిపి బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. పావులూరు పంచాయతీ వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి భానుప్రసాద్ ఆమెచే ప్రమాణ స్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ లుదియమ్మ మాట్లాడుతూ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన వైసిపికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

వికలాంగులకు రాయితీ ఇవ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్టీసీ బస్సు సర్వీసులన్నింటిలోనూ దివ్యాంగుల బస్సు పాసు రాయితీలను అమలు చేయాలని జనసేన దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు మూడు సంవత్సరాలకే ఆర్టీసీ పాస్ ఇస్తున్నామని చెప్పారని అన్నారు. ఆర్టీసీ పాస్ ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులోనే రాయితీ అమలు చేస్తున్నారని తెలిపారు. సూపర్ ఫాస్ట్, లగ్జరీ బస్సులలో దివ్యాంగుల బస్సు పాసులు చెల్లుబాటు కావడం లేదని తెలిపారు. అన్ని రకాల బస్సు సర్వీసులలో రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు రాయితీ కల్పించాలని కోరారు. దివ్యాంగులు కేటాయించిన ఆర్టీసీ బస్సు సీట్లను పూర్తిస్థాయిలో వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, కంది వెంకటరెడ్డి, గంటా నామలేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి- మార్టూరు రూరల్

గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో స్థానిక మద్ది సత్యనారాయణ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంపు కన్వీనర్ కందిమళ్ల కోటేశ్వరరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు తెలిపారు. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తారని తెలిపారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు వెంట తీసుకొని రావాలని తెలిపారు. మార్టూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తా..

టిటిడి బోర్డు మెంబర్ శిద్దా సుధీర్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తిరుమల వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, దర్శనం కల్పించేందుకు కృషి చేస్తామని టిటిడి బోర్డు మెంబర్ శిద్దా వీర వెంకట సుధీర్‌కుమార్ తెలిపారు. టిటిడి బోర్డు మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా స్థానిక లాయర్‌పేట లోని తన నివాసంలో మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర నాయకులు శిద్దా రాఘవరావుతో కలసి శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు. తనపై నమ్మకం ఉంచి టిటిడి బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. పదవి రావటానికి సహకరించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, తన తండ్రి, వైసిపి రాష్ట్ర నాయకులు శిద్దా రాఘవరావుకు ధన్య వాదాలు తెలియజేశారు. శిద్దా రాఘవరావు మాట్లాడుతూ తమ కుమారుడు సుధీర్‌కుమార్ టిటిడి బోర్డు మెంబర్‌గా ఎన్నిక కావటం సంతోషంగా ఉందన్నారు.

బాలినేనిని కలిసిన సుధీర్

సుధీర్ కుమార్ మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి.. ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, కఠారి శంకర్, పాల్గొన్నారు. సుధీర్ కుమార్‌ను పలువురు నగర ప్రముఖులు, ఆర్యవైశ్య నాయకులు పుష్పగుచ్చాలు, గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరిబాబు, జ్యోతి గ్రానైట్స్ సిఈఓ శివరామ్, మండవ ట్రాన్స్‌పోర్ట్సు మండవ శ్రీను, మండవ గోపి, శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా నాగేశ్వరరావు, శిద్దా సాయిబాబు, అద్దంకి మురళీ, ఉప్పుటూరి కృష్ణ, దేవకి వెంకటేశ్వర్లు ఉన్నారు.

బాలినేనిని సత్కరిస్తున్న సుధీర్ కుమార్

చెరువులో నీరు మళ్లిస్తే చర్యలు

నీరు తూము నుంచి పోకుండా ఆపిన అధికారులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజలకు ఉపయోగపడే చెరువుల్లో నీటిని చేపల కోసం మళ్లిస్తే చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. శనివారం 'ప్రజాశక్తి'లో వచ్చిన 'చేపల కోసం.. చెరువులో నీరు మళ్లింపు' అనే కథనానికి ఇరి గేషన్ శాఖ అధికారులు స్పందిం చారు. పాత శింగరాయకొండలో ఉన్న మేళం చెరువును పరిశీలించి చేపల కోసం తూము నుంచి నీటిని పొలాల్లోకి వదులుతున్న ఘటన చూసి చేపలపాట పడుకున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ప్రజలకు ఉపయోగ పడే చెరువులో నీరు వృథాగా తీసి చేపల కోసం పొలాల్లోకి వదిలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇరిగేషన్ శాఖ ఇన్చార్జి ఏఈ మధుబాబు ఆధ్వర్యంలో అధికారులు చెరువు వద్ద తూముకు నీరు పోకుండా అడ్డుకట్ట వేశారు.

తూము వద్ద నీరు పోకుండా ఆపుతున్న అధికారులు

స్వచ్ఛీకరణ జరిగేనా?

ఇప్పుడు అధికార యంత్రాంగం.. రాజకీయ పార్టీల దృష్టంతా ఓటర్ల జాబితాలపైనే ఉంది. రానున్న ఎన్నికలకు ఇవే గీటురాయిగా మారాయి. ఓటర్ల జాబితాలను నూరు శాతం స్వచ్ఛీకరణ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బిఎల్‌ఒలతో సర్వే చేయిస్తున్నారు. ఈ ప్రక్రియ కూడా దాదాపుగా పూర్తయింది. మృతులను తొలగించడం.. కొత్తగా చేర్చడం.. దొంగ ఓట్లు తీసేయడం వంటివి చేపట్టాలని ఆదేశాలు వచ్చాయి. రెండు నెలలుగా జిల్లా యంత్రాంగం విధుల్లో ఇదొక కీలక ఎజెండాగా మారింది. అయితే అధికార పార్టీ నేతలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అధికారులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల ఓట్లు తీసేయాలనే ఆలోచన చేస్తున్నారు. తెలుగుదేశం గెలిచిన అసెంబ్లీ స్థానాల్లో భారీగా ఫామ్-7 దరఖాస్తు పెట్టారు. ఒక్కో వ్యక్తితో పది నుంచి వంద వరకూ పెట్టించారు. వీటిపై తర్జనభర్జన సాగుతున్నాయి. ఏకపక్షంగా ఏం చేసినా అధికారులే బలవుతారు. అందుకే వెనుకాముందూ ఆలోచిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశంలో పర్చూరు నియోజకవర్గంలోనే 20 వేలకు పైగా ఫాం-7లు పెట్టించారని సమాచారం. ఇవన్నీ దొంగోట్లా? అనేదీ సందిగ్ధంగానే మారింది. పాలకపక్ష నేతలే ఇదంతా చేశారని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. వాస్తవాలను అధికారులు తేల్చాల్సి ఉంది. ఏకపక్షంగా కొందరు పాలకపక్ష కార్యకర్తలతో ఇలా చేయించారని తెలుస్తోంది. ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు అధికారులపై ఒత్తిళ్లు చేసి ఏదో ఒక రూపంలో ప్రతిపక్షానికి అనుకూలంగా ఉన్నారనే సాకుతో ఓట్లు తీసేయించాలనే ఆలోచనలే సరికాదు. అందుకు అధికారులు సహకరించడం అంతకన్నా శ్రేయస్కరం కాదు. ఇప్పుడు మృతులు, ఆచూకీ లేని వారికి ఎటూ తీసేస్తారు. వలస ఓటర్లపైనే ఇప్పుడు పాలకపక్షం దృష్టి సారించింది. వీటిని తీసేయించడానికి ఎక్కువ అవకాశం ఉంది. స్థానికంగా లేరనే కారణంతో ఆబ్‌సెంట్ రాయించి జాబితాల నుంచి తొలగించాలని ఒత్తిళ్లు చేస్తున్నారు. వాస్తవానికి వలసపోతే వారికి అక్కడ ఓటు లేకుంటే స్థానికంగానే ఉంచాలి. ఇది ఎంతమేరకు చేస్తారనేదీ చూడాలి. ఇక్కడే గందరగోళం కొనసాగుతోంది. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా విచారణ చేశాకే జరగాలి. కొన్ని చోట్ల ఏకపక్షంగానే సాగుతున్నాయంటున్నారు. కొన్ని చోట్ల అధికారులు భవిష్యత్‌లో వచ్చే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు. ప్రక్రియ మాత్రం తుదిదశకు చేరింది. 85 వేల ఓట్లు తగ్గే అవకాశాలున్నాయి. 48 వేలు తొలగింపులు.. చేర్పులు 37 వేలు ఉన్నట్లు సమాచారం. సవరణల కోసం జిల్లాలో 1.10 లక్షల దరఖాస్తులు అందాయి. మృతులు, ఆచూకీ లేనివి, డబుల్ ఎంట్రీలు కలిపి 85 వేల వరకూ తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వీటిని కూడా పూర్తిగా విచారణ చేశాకే నిర్ణయం తీసుకోవాలి. అయితే ఓటర్ల జాబితాలపై ఇప్పటికీ అధికారుల పాత్రపై గందరగోళమే కొనసాగుతోంది. నియోజకవర్గాల్లో పార్టీల నడుమ ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. పాలకపక్షం తీసేయాలని.. ప్రతిపక్షం నుంచి అడ్డుకోవడాలూ జరుగుతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లాయి. ఏదేమైనా ఎన్నికల నాటికి జాబితాలను స్వచ్ఛీకరణ చేయాల్సి ఉంది. అర్హులకు ఓట్లు పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంది.

- జడ్పీ స్థాయి సంఘాల సమావేశంలో సభ్యులు స్థానికంగా ఉండే సమస్యలను ఏకరువు పెట్టారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చ సాగింది. జగనన్న ఇళ్ల కేటాయింపులు, నిర్మాణాలపై మాట్లాడారు. శ్మశానవాటికలకు దగ్గరలో ప్లాట్లు వేసి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని ఇచ్చారని, నివాసయోగ్యంగా లేవంటూ కొందరు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ పథకాలకు సంబంధించిన సమాచారం కూడా సక్రమంగా అందడం లేదని కొందరు చెప్పారు. అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఛైర్‌పర్సన్ కోరారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం అందించాలని సూచించారు.

- పంచాయతీ కార్మికులకు నెలల తరబడి అనేక పంచాయతీల్లో వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో కాలే కడుపులతో రోడ్డెక్కారు. తెల్లారేసరికి మన వీధులను శుభ్రం చేసే కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదు. అనేక చోట్ల ఇదే జరుగుతోంది. దర్శి నగర పంచాయతీలో మూడు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. పాలకులకు పట్టడం లేదు. పంచాయతీలు, నగర పంచాయతీలకు వచ్చే గ్రాంటులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే వాడుకుంటోంది. దీంతో పంచాయతీల్లో కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి కూడా నిధుల్లేవు. నెలల తరబడి అనేక పంచాయతీల్లో కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదు. కార్మికులు వేతనాలు లేకుండా ఎలా బతకాలి? అనేదీ కూడా పాలకులు ఆలోచించలేకపోతున్నారు. వీరి గురించి ఏ సమావేశాల్లోనూ చర్చించడం లేదు. పని చేయించుకొని వేతనం ఇవ్వకపోతే ఎలా అనే కనీస ఆలోచన కూడా చేయడం లేదు. ఉన్నతాధికారులకూ పట్టడం లేదు. మంత్రి.. ఎమ్మెల్యేలు దృష్టికి పోయినా స్పందన లేదు. కలెక్టర్, డిపిఒ కూడా ఆలోచించరా? అనేదీ ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్మికులకు వేతనాలు నెలనెలా అందించాల్సిన అవసరం ఉంది.